


ఈవారం కథ



# కళేబరం

## జూకంటి జగన్నాథం

"పోద్దు రెండు శాంతాళ్ళ పెట్టు ఎక్కె. ఏమాయె పెద్ద మనిషి? ఇగ మొదలుపెడ్దామా?' ' మల్లయ్య.

"కాలం గింతమారినా పెద్దమనిషితనం ఇంకా సాగిచ్చుకోవాలని వుంది"

"మీకేంది ఊళ్ళె వుంటరు–తొందరగా పిలిపిచ్చిన పనికానియ్యిన్రి–ఎములాడ ఊరికి పనికి పోవాలె మేము"

"గీ పెద్ద మనుషులకు ఏం పనిలేదు-మనుసున పట్టదీ-ఎప్పటికి ఏదో ఒక పని వుండని ముంద టేస్కొని పిలుత్తరు-నట్టిగుంటె ఏమన్నా కదువుల కచ్చేది వుందా? నట్టిగ పొద్దు పోగొడుత్రను-జె ప్పన పెప్పక"

"జెర్ర తాతిపరం పట్టుని-నాకు ఎరికే మీ పనులు పోతయని. బొద్దు దుర్గయ్య వత్తె గొడ్పెపట్ల మొదలు పెట్టుడె" పెద్దమనిషి మైసయ్య

"అగగో దుర్గయ్య కట్టె పట్టుకోని వత్తండు-యిపాయె తియ్యుని" మైసయ్య.

"టైమెంతయ్యిందోయ్?"

"దగ్గర దగ్గర ఏడు"

నాలుగు బజార్ల దగ్గర పొద్దటి నుంచి అందరు జమ అవుతున్నారు-నవంబరు నెల. చిన్న ఇయ్యాళ్ళ సన్న సన్నగా చలి మొదలవుతుంది ఊరు ఇప్పడిప్పడే మెల్లగా ఆవులిస్తూ కళ్ళు తెరు స్తుంది. ఊరు ఇవతల వున్న మాదిగ ఇండ్లల్ల ఎప్పడో లేచి ఎవరి పనుల్లోకి వాళ్ళు తయారవు తున్నారు. సమస్య వస్తే అందరిని పిలిచి అడిగి తెలుసుకొని పని అయ్యేలా చూడడం ఇంకా పెద్దమనిషి చేస్తుంటాడు. ముందటి పెద్దమనిషిత నంలో పది పైసల మందం అధికారం కూడా ఇప్పడు లేదు-కాలం మారిందీ-కాలంతోపాటు పెద్ద మనిషితనం నిలువుకునేతనంలోకి ఆ పాత్ర మారిపోయింది. అందుకే పెద్దమనిషి మైసయ్య ఎవరు ఎన్ని అన్నా కోపాన్ని దిగమింగుకుంటూ కూడా 'ఇగ అయిపాయె బిడ్డా!' అని బుదరగి చ్చినట్టు మనుగారంగా సమస్యతీరే వైపు ఓపిగ్గా సముదాయించుతున్నాడు-ఓ నందమంది వరకు కూర్చునే మర్రిచెట్టు నీడకు నలుబై ఏభైమంది వరకు వచ్చి ఎవరికి వీలైన విధంగా వాళ్ళు కూర్చున్నారు. కొందరు వేప పుల్లలు ఏస్కొని పండ్లు తోముకుంటూ ఊంచుతూ అప్పడప్పడు పుల్లను 'కస్పర పిస్పర' నమిలి మెత్తగ చేసి మళ్ళీ తోముకుంటున్నారు, కొందరేమో 'టూత్ బ్రష్' వేసుకొన్నారు. పని తొందర వున్నోళ్ళు అప్పడే తయారయ్యారు.

దుర్గయ్య కట్టె పొదుసుకుంట మైసయ్య పక్కకు వచ్చి కూర్చున్నాడు.

"ఓ మైసు తాతా! ఇగ పెప్త" పదుచు పోరగాళ్ళ గుంపులోంచి ఎవరో అన్నారు.

"చిన్న పొద్దికే జామ్లు పిల్దామనుకున్నాంకని-ఎ ములాడకు పనికిపోయి అందరు ఇండ్లకచ్చేటా ల్లకు ఏ రాత్రయితదోనని ఊకున్నాం-పొద్దంతా పోయచ్చి 'యాట్ట' మీదుంటరని పొద్దుగాల పెట్టినం-మీ పనితొందర నాకు తెలిసిందే. జెప్పన జెడగొట్టి మిమ్మల్ని ఎల్లగొడుతం- నిన్న 'ఎసర్ల యాల్ల'కు గీ ముచ్చట దుర్గయ్య పెవుల యేసిన. ఆయన గీ రాత్రద్దు-రేపు పొద్దుగాల అన్నడు-పెప్త దుర్గయ్య" మైసయ్య దుర్గయ్యను చెప్తమన్నట్టు చూస్తూ అన్నాడు.

దుర్గయ్య అందరి దిక్కు చూసి సరాయించుకొని "ఆ-ఇదేదో పెద్ద పనిగాదు. పంచాయతీగాదు-గని ఎటూ ఒడువని లెక్క అయ్యింది. గందుకే అందరినీ కూడగొటుమన్నా. చిన్న మబ్బుల అంటె మొన్న రాత్రి మొయినిరెడ్డి పటేల్ ఇంట్ల పాలిచ్చె మూడు నాల్గు వేయ్యిల సొడుకం బర్రె 'సలి దొమ్మ' చ్చి సచ్చిపోయిందట-తీసుక పొమ్మని మంకరా యనను పొద్దూకెవరకు నాలుగుసార్లు మైసయ్య దగ్గరికి తోలిండు. మేము ముసలోల్లమై పోతిమి. మోసుకొచ్చి ఊరవతల 'నక్కల బండ' కాడ పారె త్తామంటే మాతో కాదు-జెర చాతనైనోళ్ళు మీకు పెప్తదామంటే అందరు ఎవల పనులల్లకు అళ్ళు పోతిరి-ఆ సచ్చిన బర్రె కుక్కను ఎట్లన్న అవ తల పారెయ్యాలె" సమస్యను అందరి ముందు పెట్టాడు దుర్గయ్య.

"మోహన్‌రెడ్డి ఇంట్ల బర్రె సచ్చిపోతే మనకేంది? మన పనులు మనకు లేవా? మీ కాలంల తీర్గ కావురం ఇండ్లు పంచుకొమదువుందా? ఏమైనా 'పాతలు' వున్నయా? ఈయనేంది జెర పెద్ద పటేలునని తాప తాపకు మంకరాయనను తోలుతుండా ఏంది? మాతోటైతే కాదు సచ్చిన బర్లను మోసుడు" ఏడో తరగతి వరకు చదువు కొని వేములవాడలో చిన్న యియ్యాల మేస్త్రీ పని నేర్చుకొని రెండు మూడేండ్ల నుండి ఇండ్లు కదు తున్న హన్మయ్య తన ఈడువాళ్ళవైపు చూస్తూ అభిప్రాయం చెప్పాడు.

మర్రిచెట్టు కింద కూచున్న నలుబై యాభై మందిలో కలకలం మొదలైంది. ముప్పై అయి దేళ్ళ వయసున్న వాళ్ళందరు హనుమయ్య చెప్పిన దానితోని ఏకీభవిస్తూ 'గంతే గంతే' అంటున్నారు. నలుబై ఏదేళ్ళ వరకు ఈడున్నోళ్ళు ఎటూ పాలు పోక 'మల్లగుల్లాలు' పడుతున్నారు. మరికొంద రేమో 'అరి' అంటె ఏందో 'శివ' అంటే ఏందోననీ, ఏమంటే ఏమొచ్చి మీద పడుతదోననీ ఆటూ ఇటూ మనసుల్లోనే పాతులాడుతున్నారు. కూర్చున్న మందికి 'పగ్గం' పెట్టు దూరంలమున్న బోరింగ్ దగ్గరికి ఆడోళ్ళు ఆటూ ఇటూ సూసుకుంటూ 'పర్ర పర్ర' వచ్చి పొద్దుపోతదని తొందర తొంద రగా నీళ్ళు కొట్టుకుపోతున్నారు-ఆయిల్ వేయక చాలా రోజులైనట్టు వుంది. బోరింగ్ కొడు తుంటే వచ్చే 'జుయ్యి జుయ్యి' మనే శబ్దం పెద్దగా వచ్చి ఆలోచించే వారి చెవుల్లో జోరీగ లెక్క సొద పెడుతుంది. ఎక్కడోల్లు అక్కడ ఎవరికి తోసిన తరీక వాళ్ళు గునాయించుకుంటున్నారు. పెద్ద మనిషి మైసయ్య దుర్గయ్యతోని ఇంకొందరు 'అరి తీరి' అనుభవమున్నోళ్ళతోని 'ఎట్లంటె ఎట్ల'ని విచారం చేస్తున్నాడు-'గదే గంతె తియ్యి' అంటూ మైసయ్య ఓమాట చెప్తదామని తలెత్తి అందరివైపు

## షా 'షో'

బెర్నార్డ్ షా రచించిన ఒక నాటకానికి ఇంగ్లాండ్‌లో తొలి ప్రదర్శన జరి గినప్పుడు ప్రదర్శన చూడడానికి ప్రేక్షకులతో హాలు కిటకిటలాడిపోయింది. నాటకం పూర్తయిన తర్వాత బెర్నార్డ్ షా రంగస్థలం మీదకు వచ్చినప్పుడు హర్షధ్వానాలతో ప్రదర్శనశాల ప్రతిధ్వనించింది. అయితే ఈ చప్పట్ల మధ్య ఒక వెక్కిరింపు కూడా వినబడింది. అది విని- తన ఉపన్యాసంలో బెర్నార్డ్ షా ఇలా అన్నాడు- "ఇందాక వెక్కిరించిన వారు ఎవరోగాని, వారితో నేను కూడా ఏకీభవిస్తాను. కాని, ఏం లాభం? అధిక సంఖ్యాకుల అభిప్రాయానికి మనం తల వంచక తప్పదు-" అని!- ఈ సమాధానం విన్న వెంటనే అవతలి వ్యక్తి నోరు మూతపడిపోయింది.

ఓసారి బెర్నార్డ్ షా మిత్రులొకరు తమ అభిమాన రచయితను తమ ఇంటికి విందుకు ఆహ్వానించారు. తప్పనిసరి అయినందున 'షా' వారి ఇంటికి వెళ్ళాడు. బెర్నార్డ్ షా అంతటి వ్యక్తి తన ఇంటికి వచ్చినందుకు ఆ ఇంటి ఆవిడ సంబరపడిపోయి ఏర్పాట్లు ఘనంగా చెయ్యడం మాత్రమే కాదు – వయొలిన్ కచేరిని కూడా ఏర్పాటుచేసింది. ఆ కచేరీ ఎంతమాత్రమూ విని ఆనందించదగ్గదిగా లేదు. తలకాయ నొప్పి కూడా కలిగిస్తున్నది. కాని – ఈ మాటని వాళ్ళతో అనడానికి మొహమాటపడి 'షా' తన బాధను తనలోనే యిముద్చుకుంటున్నారు. ఇలాంటి సమయంలో ఆ ఇంటి యజమానురాలు 'షా' దగ్గరకు వచ్చి, కచేరీ విషయమై అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా కోరింది.

అప్పుడు 'షా' "–ఈ కచ్చేరీ వింటుంటే 'పెడరేవ్ స్కీ' జ్ఞాపకం వస్తున్నాడు" అని అన్నారు.

ఈ సమాధానం ఇంటి ఆవిడకు గాభరాను కలిగించింది.

"– 'పెడరేవ్‌స్కీ' వయొలిన్ వాయిద్య కారుడు కాదే!" అంది" ఆమె ఆశ్చర్యంతో–

అది విని బెర్నార్డ్ షా తాపీగా "–నేను చెప్పదలచింది కూడా అదే!" అని అన్నారు!

–సేకరణ: కోదూరి శ్రీరామమూర్తి



## దట్ ఈజ్ బాపూరమణీయం

'పెళ్ళి పుస్తకం' చిత్రంలో ఒక విలక్షణ పాత్ర చేయవలసిందిగా నట రచయిత తనికెళ్ళ భరణిని అడిగారు బాపు. బాపూగారంతటి దర్శకుడు అడిగితే 'తప్పకుండా సార్!' అనకుండా తప్పకోగలడా తనికెళ్ళ? సరే ఆ పాత్రలో ఆయన నటించాడు. చిత్రం పూర్తి అయింది. అయితే ఎడిటింగ్‌లో తనికెళ్ళ పాత్రను ఎత్తివేయడం తప్పనిసరి అయింది. ఆ విషయాన్ని చాలా నేర్పుగా బాపూగారు ఫోనుచేసి "తనికెళ్ళగారూ! మీరు ఆ పాత్రలో నటించారనే కంటే జీవించారు అనడం బాగుంటుంది. ఎంత బాగా చేశారంటే పాత్ర జనంలోకి వెళితే మీరు మాకు అందనంత ఎత్తులకు ఎదిగిపోతారేమోనన్న భయంతో కట్‌చేసి పెట్టి మా ఇంట్లిపాదీ చూసుకుంటున్నాం" అని చెప్పారు.

దీనితో విషయం అర్థం చేసుకున్న తనికెళ్ళ తనివితీరా నవ్వుకుని వదిలేశాడు.

ఇదిలా వుండగా ఆ చిత్రంలో తనికెళ్ళ భరణి తాను పోషించిన పాత్రకు తానే డైలాగులు వ్రాసుకున్నారు. ముళ్ళపూడి వారు 'ఆ పాత్ర యాస తెలంగాణా యాసలో వుంటే బాగుంటుందని, మీ పాత్రకు మీరే డైలాగులు రాసుకోండి' అన్నారట.

అలా పూర్తి అయిన సినిమాకు తనికెళ్ళ భరణి కొన్ని రోజుల తరువాత రెండు చెక్కులు అందుకుని విస్తుపోయాడు. "ఒకటి నటుడిగా, రెండోది రచయితగా మీకు చెందడం న్యాయం..." అంటూ ముళ్ళపూడి వారి దగ్గర్నుంచి వచ్చిన లెటర్ చూసి తనికెళ్ళ భరణి కళ్ళల్లో నీళ్ళు నింపుకుని మరీ 'బాపూ రమణ'లకు నమస్కరించాడు.

– హిమజా రమణ

---

చూశాడు.

"జెర్ర అగుండ్రీ" గుంపుల నుంచి రాజయ్య అన్నాడు.

"నిజమే మన అనుమంతు చెప్పింది. నిజంగానే 'శాతలు' బందు అయినయ్ ఒప్పుకుందాం. గని మోయిని రెడ్డి పటేలు అందరసుంటి మనిషి కాదు–ఒగప్పదు పది పదిహేను ఎకరాల పొలం ఇరువై ఎకరాల 'కుష్కి' ఆరేడు వాగండ్ల ఎవసం వుండి 'ఎల్లి' బతికినాడు. గిప్పదు అన్నిపోయి మిగిలిన ఓ కరెంటు పొలం, ఇల్లూ, ఓ పాలిచ్చే బర్రెతోని కాలం ఎల్లదీత్తందు. మనల్ని ఎన్నదూ ఏనాడూ 'సోరి తోరి' అననోడు–'ఇమరప' వున్నోడు. పాపం ఈ 'పసలు' కాలం లేక బాయిల నీల్లు ఎల్లక ఎవసం బందయింది. నాలుగు సేర్లు పాలిచ్చే బర్రె అల్లను ఘొన్నటి దనుక కిందామీదా పటేలవ్వ పాపం సోకం పెట్టుక ఏడ్తుందట. కాలం ఎప్పటికీ ఒక్క తీర్గ వుంటదా బంద్లు ఓడలైతయ్ ఓడలు బండ్లతయ్–చెట్టంత 'అజమ్' వున్న మోయినిరెడ్డి మొదలు కొట్టేసినట్లయిందు. మీరంత లేనిది నేను లేను. గని ఈసారి కొంచెం ఎనుక ముందు సూడుండ్రి. ముందటి తీర్గ కాదు. నేనేదో సెప్తతే మీరు ఇనటానికి మీరు మాకన్నా సదువుకున్నోల్లు మంచి సెదూ తెల్పినోల్లు తెలివగలోల్లు–గంతే మీరే చెప్తండ్రి. బర్రెను తీసుకపోయే 'కిషి' అయితే మనది" సైనయ్య కట్టె ఇరుగకుంట పాము సావకుంట మెల్ల మెల్లగా అందరిపై సమస్యను వదిలిపెట్టాడు.

కూసున్నోల్లు పెద్దమనిషి మాటలకు ఆలోచనలో పద్దారు. ఎక్కడోల్లు అక్కడా ఎవరికి వారే విచారంలో పడిపోయారు. 'నువ్వు చెప్ప అంటే నువ్వే చెప్తా'మని అనుకుంటున్నారు. ఇండ్లల్ల ఆడోల్లు వంటపని మొదలుపెట్టారు. పొయ్యిల నుండి పొగ లేచి ఇంటికప్పల్లోంచి వస్తుంది. కొంచెం దూరంల తల్లి పిల్లగాన్ని పొద్దుపోయింది లెమ్మని పెద్దగా పిలుస్తాంది. అంతవరకూ భూమి గుండెల్లోంచి నీటి ప్రాణాలను తోడిన బోరింగ్ ఏమీ తెలియనట్టు నిమిత్తమాత్రునిలా కూర్చుంది. కొంచెం దూరంల వున్న నాలుగు గిరుకల చలివేంద్రపు బాయి సిరిసిల్ల తహసీలు ముందు పురావస్తువులా పడివున్న ఫిరంగిలా వుంది. బాయి ఎప్పడో ఎండిపోయి పాదుపడిపోయింది. ఇప్పదు ఆ బాయిలో పగిలిన గాజు పెంకుల్ని అక్కరకురాని సామాన్లనూ పడేస్తున్నారు. ఒకప్పదు నాలుగు వైపుల నాలుగు బొక్కెన్లతోని నాల్గుగు రెండ్లు ఎనిమిది చేతుల గాజుల చేదతో కళకళలాడిన బాయి ఇప్పదు మోహన్‌రెడ్డి కుటుంబంలా వుంది. కాలం అక్కడ కూర్చున్న వారి ముఖాల్లో ప్రశ్నలై పరి పరి విధాల ఆలోచనల్లోకి నెట్టేస్తుంది.

అంతవరకూ వేపపుల్లను పట్టి గట్టిగా తోముతున్న కనుకయ్య లేచిపోయి పక్కకు ఊంచి వచ్చి సరాయించేసరికి అందరూ కనుకయ్య దిక్కు ఏమి చెప్తతడోనని తిరిగారు. "మన పెద్దమనిషి మంచిగనే చెప్తకచ్చిందు. గని గీకాలంట ఎవరు ఎవరసని సేత్తలేరు. పచ్చిన పసురాల తోల్లను వాన బెట్టే 'లందలు' మన ఇండ్లల్ల నుండి ఎప్పడో మాయమైపోయినయి. సెప్తలు, జోళ్ళు కుదుతున్నమా? పగ్గాలు శాంతాళ్ళూ సేనతున్నమా? ఈతబరిగె తీసుకత్తున్నమా? ఏర కోత్తుంటె సరిగె ఏరుకుంటున్నమా? వద్లు తూర్పారపదుతుంటె గొంగడి 'క్రాసెర' కిప్పకొని 'పొల్లు' కొదుతున్నమా? పొల్లుతోపాటు వద్లు కొదుతున్నమని ఎవసందారులతోని తిట్లు తింటున్నమా? రైతులకు మాదుగులకు నదుమనున్న 'కట్టు' అల్లకూ తెలువకుంట మనకూ ఎరుక లేకుంట ఎప్పడో తెగిపోయె. నైలాన్ తాళ్ళు అచ్చినయ్–లబ్బరు సెప్తలచ్చినయ్. అల్లకు మన అవసరం లేకుంటయ్యింది. మను అల్లు కుక్కలనూ మాదుగులనూ కూడ కడిగే తిట్ల బాధ తప్పింది, అరె...గింత ఎందుకు? మనం గిప్పదు ఏమన్నా పచ్చిన 'పసురాల' మాంసంకు ఆసపదుతున్నమా? ఏందీ? మనం మన సిన్నతనంల తినొచ్చుకానీ గిప్పటి పోరగాండ్లు ఆ మాట అంటేనే 'ఒకారం' సేసుకుంటున్నరు. మన ఆదె, కమ్మకత్తి ఎప్పడో సిలుంబట్టి పోయినయ్. అస్సలు నేనదుగుతా మిమ్ముల్ని–పచ్చిన వాటిని మోసే కట్టెలు ఎవలిండ్లన్నా గిప్పదు వున్నయా సెప్తండ్రి–సిన్న సిన్న లోకుల ఇండ్లల్ల సచ్చని వాటిని వాళ్ళే ఊరవతల గుంజి పారేసుకుంటున్నరు–ఊళ్ళె ఒకరిద్దరు ఇంకా పచ్చిన వాటిని అవతల పారేసుటానికి మాదుగులు కావల్నని కూసునదేంది? మీరు అల్లకు తగ్గట్టు 'అయ్యో పాపం' అనుడేంది? మన తాతలు సేసిన పనులల్ల మనం 'సారాన'వంతు సెయ్యలేదు. మన పోరగాండ్లు ఆయింత 'కష్టి'ని నమ్ముకుంటె కదుపుల నన్నేనని 'కైకిలి' పనులకు పోవుదు మొదలుపెట్టిను–మరి రైతులు కూడా గుంజుకున్నరు. అల్ల సెయ్యి ఆడితే మన సెయ్యి ఆడుతది. అల్ల సెయ్యి దినం దినం మూసుకుపోయింది. మన సెయ్యిలు మన పని నుంచి దూరమై పోయినయ్. గంతే! 'ఇమరప' సెయ్యిని మీరే సూస గుచ్చినట్లు కనుకయ్య చెప్పి చేతులనున్న వేపపుల్లకు మళ్ళీ పని చెప్పాదు. ◆

---

### ఉడత చిన్నదా? పెద్దదా?

* ఒకసారి కొంతమంది సాహితీ ప్రియులు ప్రముఖ కవి శ్రీ జాషువాని కలిసి "ఉడుతాభక్తిగా మీకు సన్మానం చేద్దామనుకుంటున్నామండీ..." అని చెప్పారు.

వెంటనే కవి జాషువా 'మీ ఉడత చిన్నదా? పెద్దదా?' అని చమత్కరించారు.

సేకరణ: భమిడిపాటి